RNI NO .TGTEL/25/A4366

## కోటి బీమా కోసం అమానుష హత్య




ప్రియురాలికి మెసేజ్‌లు.. నిందితుడి ప్లాన్ భగ్నం


# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు     జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక :12   బుధవారం 17 డిసెంబర్ 2025   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

## తెలంగాణ తల్లికి అవమానం




## మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుకు షాక్..

### తాజాగా మరో ఛార్జ్‌షీటు దాఖలు




## నాలుగు బస్సులకు అంటుకున్న మంటలు.. పలువురు దుర్మరణం!




## మీరు ఓటు వేయలే.. నేను ఓడిపోయాను.. మహిళా ఓటరుపై అభ్యర్థి దాడి..




## కోఠి మహిళా వర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్




## గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మృతి..




## టీజీ టెట్ -2026 పరీక్షల షెడ్యూల్ విడుదల..




# బీజేపీలో లీకుల కలకలం

## తప్పుడు ప్రచారంపై కిషన్ రెడ్డి ఫైర్



రాజకీయాల్లో బీజేపీ అంటే క్రమశిక్షణకు మారు పేరు అనే అభిప్రాయం ఉంది. అధిష్టానం తీసుకోబోయే నిర్ణయాలు, వెలువరించే సమాచారం అధికారికంగా వచ్చే వరకు బయటకు పొక్కదనే టాక్ ఉంది. కానీ ఇటీవల తెలంగాణ బీజేపీలో – లీకు వీరుల వ్యవహారం హాట్ టాపిక్?గా మారింది. ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలతో ప్రధాని నరేంద్ర మోడీ అంతర్గత మీటింగ్ వివరాలు బయట మీడియాకు పొక్కడం సంచలనంగా మారింది. ప్రధాని స్థాయి వ్యక్తి చెప్పిన మాటలు బయటకు లీకు కావడం ఇప్పుడు కాషాయ పార్టీలో కలకలం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లోపల మోడీ చెప్పింది ఒకటి అయితే బయట ప్రచారం జరిగింది మరొకటని కిషన్ రెడ్డి అన్నారు

**లీకు వీరులెవరో తెలిస్తే చర్యలు తప్పవు:** గత గురువారం తెలంగాణ ఎంపీలతో ప్రధాని మోడీ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో యాక్టివిటీ పెంచాలని సూచించారని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రధాని మోడీ సమావేశ వివరాలను లీక్ చేయడం కచ్చితంగా తప్పేనన్న కిషన్ రెడ్డి.. తెలంగాణ ఎంపీలకు ప్రధాని క్లాస్ తీసుకున్నారని తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. ప్రధాని మీటింగ్ వివరాలు బయటకు లీక్ చేసిన లీక్ వీరులు ఎవరో తెలిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో పార్టీ బలపడేందుకు ప్రధానమంత్రి సలహాలు ఇచ్చారని స్పష్టం చేశారు.

**లీకుల లీడర్ ఎవరు?:** అయితే ఇటీవల తెలంగాణ ఎంపీలతో ప్రధాని మోడీ భేటీ బీజేపీ పార్టీలో సంచలనంగా మారింది. రాష్ట్ర బీజేపీ అనుసరిస్తున్న శైలి పట్ల ప్రధాని తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారని ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీజేపీ విఫలం అవుతోందని అసహనం వ్యక్తం చేసినట్లు మీడియాలో ప్రచారం జరిగింది.

## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

### ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశం




భూ కబ్జాలపై ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలోనే సంచలన పరిణామం చోటు చేసుకుంది. పరిశ్రమల కోసం కేటాయించిన భూములను నివాస ప్రాంతాల ముసుగులో మౌలిక వసతుల కల్పనకు వాడుతున్న రూ.4 వేల కోట్ల భూములపై రేవంత్ సర్కార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అసలు కూకట్‌పల్లి పరిధిలోని సర్వే నెం.376లో అసలు ఏం జరిగిందో లెక్కలు తేల్చి సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొంది.

# 'హిల్ట్' లీక్ వెనుక అమాత్యుడు..?

## గుర్తించిన విజిలెన్స్ అధికారులు



- మంత్రి-అధికారి పాత్రపై అనుమానాలు
- జీవోకుముందే బయటపడ్డ పాలసీ
- సీఎం ఆదేశాలతో సుదీర్ఘ విచారణ
- మంత్రి ఆదేశాలే లీక్‌కు కారణమా?
- పాలసీపై కేబినెట్‌లో అసంతృప్తి
- ఫీజు అంశమే లీక్ వెనుక కారణమా?
- నిజం ఏది? నిందలు ఎవరిపై?

'హిల్ట్' పాలసీ లీక్ వెనుక ఓ మంత్రి, ఓ అధికారి ప్రమేయం ఉన్నట్టు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. బీఆర్ఎస్ లీడర్ల చేతుల్లోకి పాలసీ విషయాలు వెళ్లడంపై సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. అందులో భాగంగా అధికారులు తమ రిపోర్టును నేరుగా సీఎంకు అందించినట్టు సమాచారం. దీంతో సదరు మంత్రి, ఆఫీసర్ పాలసీని ఎందుకు లీక్ చేశారనే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీస్తున్నట్టు తెలుస్తున్నది. పాలసీ అమలు ఇష్టం లేదా? లేకపోతే ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో సదరు మంత్రి సన్నిహితుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది

మిగతా 2 లో

## నందికొట్కూరులో డ్రగ్స్ తయారీ ముఠా గుట్టు రట్టు!




ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా నందికొట్కూరులో డ్రగ్స్ ముఠా పట్టుబడడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. నందికొట్కూరులోని ఓ భవనం డ్రగ్స్ తయారు చేస్తున్న విషయాన్ని తెలంగాణ నార్కోటిక్ విభాగం అధికారులు పసిగట్టారు. మంగళవారం ఆ భవనంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు వెల్లడవ్వడంతో నందికొట్కూరువాసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.

## ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవు..

### ఉపాధి హామీ కొత్త బిల్లుపై వివాదం




ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు.

# సిడ్నీ ఉగ్రదాడిలో బిగ్ ట్విస్ట్..

## కాల్పులు జరిపిన నిందితులు హైదరాబాదీలే!




రెండు రోజుల కిందట ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్ వద్ద చోటుచేసుకున్న ఉగ్రదాడి యావత్తు ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 16 మంది మృతిచెందగా.. 36 మంది గాయపడ్డారు. యూదుల పండుగ హనుక్కా వేడుకలపై ఆస్ట్రేలియాలో ఉంటున్న తండ్రీ కొడుకులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఇద్దరికీ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ( ఐఎస్) ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. తాజాగా, మరో షాకింగ్ విషయం బయటపడింది. నిందితుల్లో ఒకడైన సాజిద్ నవంబరులో భారతీయ పాస్‌పోర్ట్ సాయంతో ఫిలిప్పీన్స్ పర్యటనకు వెళ్లినట్టు ఆ దేశ అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా నివేదించింది. ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్టు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ...

# విజయ్ ర్యాలీకి 84 కండీషన్లతో అనుమతి..

## ఎట్టకేలకు కరూర్ తొక్కిసలాట తర్వాత తొలి బహిరంగ సభ




తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళగం అధినేత దళపతి విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుని.. ఏకంగా 41 మంది దుర్మరణం చెందిన తర్వాత.. మరోసారి ఆయన భారీ బహిరంగ సభకు సిద్ధమయ్యారు. ఈనెల 18వ తేదీన ఈరోడ్ జిల్లాలో టీవీకే బహిరంగ సభకు.. ఎట్టకేలకు తమిళనాడు పోలీసులు అనుమతి ఇచ్చారు. అయితే ఈ అనుమతిని 84 కండీషన్లతో మంజూరు చేశారు. షరతులతోపాటు రూ. 50,000 సెక్యూరిటీ బాండ్ సమర్పించాలని ఆదేశించారు. ఈరోడ్ పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్వహణ, జనాల సమూహాన్ని నియంత్రించడం, బహిరంగ సభ నిర్వహణ కోసం ఈ షరతులను విధించారు. విజయమంగళం వద్ద హిందూ మత, ధార్మిక దేవాదాయ శాఖ (హెచ్ఆర్ అండ్ సీఈ కరూర్) నియంత్రణలో ఉన్న 16 ఎకరాల ప్రైవేట్ ఆలయ భూమిలో ఈనెల 18వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సమావేశాన్ని నిర్వహించడానికి టీవీకే పార్టీ తమిళనాడు పోలీసుల అనుమతి కోరింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈ 84 షరతులు విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈరోడ్ ర్యాలీకి అనుమతిలో భాగంగా.. సభ నిర్వాహకులు రూ. 50 వేల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. బహిరంగ సభ పూర్తి అయిన తర్వాత వేదికను పూర్తిగా శుభ్రం చేసి.. అంతకుముందు ఎలా ఉందో ఆ స్థితిలో అప్పగించాలని కూడా షరతు విధించారు.

## సిడ్నీ ఉగ్రదాడిలో బిగ్ ట్విస్ట్.. కాల్పులు జరిపిన నిందితులు హైదరాబాదీలే!

మొదటి పేజీ తరువాయి

సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు.

ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీనపడి చిన్న సమూహాలకే పరిమితమైంది. 'ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి.. తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు' అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బారెట్ మీడియాకు తెలిపారు.

కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రిక్షార్డులు లేవని వివరించారు.

## విజయ్ ర్యాలీకి 84 కండీషన్లతో అనుమతి.. ఎట్టకేలకు కరూర్ తొక్కిసలాట తర్వాత తొలి బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి

మొదట్లో సభ నిర్వహణకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు హెచ్‌ఆర్ అండ్ సీఈ శాఖ నిరాకరించింది. దీంతో టీవీకే పార్టీ ప్రతినిధులు ఆలయ అధికారులను కలిసి మాట్లాడటంతో అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈరోడ్ ఎస్పీ ఏ సుజాత, పోలీస్ సిబ్బందితో కలిసి వేదికను పరిశీలించి సమావేశానికి అనుమతి మంజూరు చేశారు.

డిసెంబర్ 18న జరిగే భారీ బహిరంగ సభ కోసం ముందస్తు పనులు జరుగుతున్నాయని టీవీకే చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగుట్టయ్యన్ వెల్లడించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విజయమంగళం టోల్‌గేట్ సమీపంలోని ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా.. తమిళనాడులో ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లభించకపోవడంతో.. ఈనెల 6వ తేదీన పుదుచ్చేరిలో ర్యాలీ నిర్వహించిన విజయ్.. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట జరిగి.. మొత్తం 41 మంది మరణించడం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. దీంతో టీవీకే పార్టీపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఈ ఘటన తర్వాత తమిళనాడులో విజయ్ బహిరంగ సభలను నిలిపివేశారు.

## నందికొట్కూరులో డ్రగ్స్ తయారీ ముఠా గుట్టు రట్టు!

మొదటి పేజీ తరువాయి

అందులో ఓ ఎంబీఏ విద్యార్థి డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో మరింత ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల సమాచారం ప్రకారం నందికొట్కూలోని ఓ ప్రైవేటు కాలేజీ ఎదురుగా ఒక సెలూన్ ఉంది. దాని పై అంతస్తులో కర్నూలులోని ఓ ప్రైవేటు కాలేజీ విద్యార్థి కుటుంబం నివసిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ నార్కోటిక్స్ బృందం మంగళవారం అక్కడకు చేరుకుంది. అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించింది. భారీ ఎత్తున డ్రగ్స్ తయారీకి వినియోగించే రసాయనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుంది. తయారీ ముఠాలో విద్యార్థి మధు సూత్రధారిగా ఉన్నట్లు నార్కోటిక్ అధికారులు భావిస్తున్నారు. ముఠాలో స్థానికులతో పాటు బయటి వ్యక్తుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో అనుమానితుడిగా భావిస్తున్న విద్యార్థితో పాటు అతని తండ్రిని కూడా నార్కోటిక్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా కీలక ఆధారాలను నార్కోటిక్ అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది.

అయితే డ్రగ్స్ తయారీ వెనుక అంతర్ రాష్ట్ర నెట్వర్క్ ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. విద్యార్థికి హైదరాబాద్ ముఠాతో సంబంధం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రతి నెల హైదరాబాద్ కు చెందిన ఐదుగురు నందికొట్కూరుకు రాకపోకలు సాగిస్తున్నట్లు నార్కోటిక్ అధికారులు గుర్తించారని పోలీసులు పేర్కొంటున్నారు. డ్రగ్స్ ను తయారు చేసి అనంతరం ఇంజక్షన్ రూపంలో వాటిని నెట్వర్క్ ద్వారా విక్రయిస్తారని అధికారులు చెబుతున్నారు. ముఠాకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక గ్యాంగులతో సంబంధం ఉండొచ్చని.. ఆ కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవు.. ఉపాధి హామీ కొత్త బిల్లుపై వివాదం

మొదటి పేజీ తరువాయి

కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ్) (VB-G RAM G) బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. "%వీ+చీ=జు+ూా% అనేది మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ దార్శనికతకు సజీవ స్వరూపం. ఇది లక్షలాది మంది గ్రామీణ భారతీయులకు జీవనాధారంగా ఉంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలకమైన ఆర్థిక భద్రతా వలయంగా నిరూపించబడింది" అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పద్ధతి ప్రకారం బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పథకం మోడీని అసౌకర్యానికి గురిచేస్తోందని అన్నారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు.

కేంద్రం MGNREGA స్థానంలో కొత్త 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్' (VB-G RAM G)) బిల్లును తీసుకురావాలని యోచిస్తోంది. ప్రతిపాదిత పథకం 60:40 కేంద్ర-రాష్ట్ర నిధుల పంపిణీతో 125 రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుంది, ఈ బిల్లు ఆమోదం పొందితే 2005 నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తుంది. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.

## 600 బిలియన్ డాలర్ల తొలి సంపన్నుడిగా ఎలన్ మస్క్ రికార్డు

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ మరిన్ని కొత్త రికార్డులతో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు వెళ్తున్నారు. తాజాగా ప్రపంచంలోనే 600 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 54.54 లక్షల కోట్లు) సంపద ఉన్న మొదటివ్యక్తిగా నిలిచారు. మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ స్టార్టప్ 800 బిలియన్ల డాలర్ల విలువతో ఐపీఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన సంపద భారీగా పుంజుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లోనే మొదటిసారిగా 500 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించిన మస్క్, వచ్చే ఏడాది ఐపీఓకు వస్తున్న స్పేస్‌ఎక్స్‌లో 42 శాతం వాటాను కలిగి ఉన్నట్టు రాయిటర్స్ పేర్కొంది. ఫోర్బ్స్ ప్రకారం, స్పేస్‌ఎక్స్ వాల్యుయేషన్ కారణంగా మస్క్ సంపద 168 బిలియన్ డాలర్లు పెరిగి 677 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ టెస్లాలో మస్క్‌కు దాదాపు 12 శాతం వాటా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు అమ్మకాలు తగ్గినప్పటికీ 13 శాతం పెరిగాయి. ఎలన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు పెరగడ్మతో ప్రపంచంలో ఏ ధనవంతుడు సాధించని స్థాయిలో సంపదను సంపాదించారు. ఫోర్బ్స్ వివరాల ప్రకారం, ఎలన్ మస్క్ తర్వాత ప్రపంచ సంపన్నుల్లో ఒరాకిల్ ఫౌండర్ ల్యారీ ఎలిసన్ 400 బిలియన్ డాలర్ల మార్కును తాకారు. ఆ తర్వాత ఆయన సంపద క్షీణించింది. ప్రస్తుతం ఆయన సంప్ద 265 బిలియన్ డాలర్ల వద్ద ఉంది.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ.. కూబింగ్ ఆపరేషన్‌లో 16 మంది మావోయిస్టులు అరెస్టు

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆసిఫాబాద్ జిల్లాలో మరో 16 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. సిర్పూర్ (యు) మండల పరిధిలోని బెద్దదోబలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు సమాచారం అందుకున్న పోలీసులు.. ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ టీమ్ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలోనే వారికి ఛత్తీస్‌గడ్‌కు చెందిన మావోయిస్టులు తారసపడగా.. రౌండప్ చేసి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 7 పురుషులు, 9 మంది మహిళలు ఉన్నారు. ఈ మేరకు వారి నుంచి ఏకే 47 గన్‌తో పాటు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వారందరినీ హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.

## మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుకు షాక్.. తాజాగా మరో ఛార్జ్‌షీటు దాఖలు

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనమే సృష్టించింది. ఈ కేసులో పలువురు సీనియర్ పోలీసు అధికారులు ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఈ క్రమంలోనే వివిధ పార్టీ రాజకీయ నాయకులు, సెలబ్రిటీల ఫోన్ ట్యాపింగ్‌లో అత్యంత కీలకంగా వ్యవహరించిన నాటి మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు కు మరో బిగ్ షాక్ తగిలింది.

హైదరాబాద్ నగర పరిధిలోని సనత్‌నగర్‌లో తమ ఫ్లాట్‌ను బెదిరించి దౌర్జన్యంగా రాయించుకున్నారని రాధాకిషన్ రావుపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణ చేపట్టిన సనత్‌నగర్ పోలీసులు ఇవాళ కూకట్‌పల్లి కోర్టులో ఛార్జ్‌షీటు దాఖలు చేశారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ సమాచారం ఆధారంగా రాజకీయ ఒత్తిడితో వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల నుంచి భారీ మొత్తంలో వసూళు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాధాకిషన్ రావుపై తాజాగా మరో ఛార్జ్‌షీటు దాఖలు అవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

## బీజేపీలో లీకుల కలకలం తప్పుడు ప్రచారంపై కిషన్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఇక సామాజిక మాధ్యమాల్లో ఒవైసీ పార్టీ కంటే వెనకబడిపోయిందని పెదవి విరిచినట్లు కథనాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో పార్టీ బలపడటానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపోయగించుకోవడంలో విఫలం అవుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు టాక్ వినిపించింది. ఇకపై సమిష్టిగా జనంలోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే నిత్యం తాము టార్గెట్ చేసే ఒవైసీ కంటే బీజేపీ వెనుకబడిందని స్వయంగా ప్రధాని చెప్పడం ఈ వివరాలు బయటకు పొక్కడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ వివరాలు బయటకు చెప్పిన ఆ లీడర్ ఎవరో అనే చర్చ కమలం పార్టీలో జరుగుతోంది.

ప్రధాని చెప్పినా వింటారా వినరా?:

తెలంగాణ బీజేపీని గత కొంత కాలంగా అంతర్గత విభేదాలు పట్టి పీడిస్తున్నాయనే చర్చ ఉంది. అగ్ర నేతల మధ్య సమన్వయం లోపించిందని దీంతో పార్టీ కార్యక్రమాలు, కార్యాచరణ విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు, ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఇంత మంచి సానుకూల వాతావరణం ఉన్నా ప్రభుత్వంపై పోరాటం విషయంలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదనే విమర్శలను ఆ పార్టీ మూటగట్టుకుంటోంది. ఇలాగే ఉపేక్షిస్తే పార్టీకి మరింద డ్యామేజ్ తప్పదనే నేరుగా ప్రధాని మోడీ రంగంలోకి దిగినా.. మోడీ మీటింగ్ వివరాలు బయటకు లీకు కావడం బీజేపీ పెద్దలను మరింత షాక్ కు గురి చేస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇకపై ఇలాంటి లీకులపై కఠినంగా వ్యవహరించేందుకే పార్టీ అధిష్టానం కిషన్ రెడ్డితో ఈ వ్యాఖ్యలు చేయించిందా అనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

## 'హిల్ట్' లీక్ వెనుక అమాత్యుడు..? గుర్తించిన విజిలెన్స్ అధికారులు

మొదటి పేజీ తరువాయి

జీవో విడుదల కాకుండానే..

ఏదైనా పాలసీలోని అంశాలను బయటకు తెలిపేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేస్తుంది.కానీ, హిల్ట్ పాలసీకి సంబంధించి జీవో రిలీజ్ కాకముందే, అందులోని అంశాలు లీకయ్యాయి. నవంబరు 17న పాలసీని కేబినెట్ ఆమోదించింది. అనంతరం రెండు రోజుల తర్వాత పాలసీలోని అంశాలపై బీఆర్ఎస్ మీడియా సమావేశం నిర్వహించింది.ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి పాలసీ అంశాలు లీక్ చేసిన వ్యక్తులను గుర్తించాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఆ టీమ్ ఓ పది రోజుల పాటు సుదీరంగా విచారణ జరిపింది. పాలసీ తయారీలో భాగస్వామ్యం ఉన్న శాఖలు, అధికారులను ఒక్కొక్కరిని పిలిచి విచారించింది.కేబినెట్ సమావేశం తర్వాత పాలసీలోని అంశాలు బయటకు వెళ్లడంలో ఓ అధికారి ప్రమేయం ఉన్నట్లు విజిలెన్స్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.ఆ్నయన్ను పలుమార్లు ప్రశ్నించడంతో ఓ మంత్రి ఆదేశాల మేరకు పాలసీలోని అంశాలను లీకు చేశానని సమాధానమిచ్చినట్టు టాక్.ఇదే విషయాన్ని విజిలెన్స్ బృందం తమ రిపోర్టులో పేర్కొన్నట్టు తెలిసింది.

మంత్రికి ఏం ప్రయోజనం?: పాలసీలోని అంశాలను ఎందుకు లీక్ చేశారు? దాని వల్ల ఆ మంత్రికి ప్రయోజనం ఏంటి? పాలసీపై ఇష్టం లేకుంటే నేరుగా తనకే వివరించవచ్చు కదా? అనే కోణంలో సీఎం రేవంత్‌రెడ్డి సదరు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించినట్టు తెలుస్తున్నది.ఇదిలాఉండగా హిల్ట్ పాలసీపై కొందరు మంత్రులు కేబినెట్ సమావేశంలో తమ అసంతృప్తిని వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రభుత్వం నిర్ధారించిన ఫీజును కట్టేందుకు భూ యజమానులు ముందుకు రారని, ఫీజు తక్కువగా ఉంటే బాగుండేదని తమ అభిప్రాయాలను చెప్పినట్టు టాక్.

కప్పిపుచ్చుకునేందుకే మంత్రిపై నిందా?

నిజానికి పాలసీని అధికారి లీక్ చేసి, తప్పును కప్పిపుచ్చుకునేందుకు మంత్రి పేరును ప్రస్తావించారా? లేక నిజంగా మంత్రి ఆదేశాల మేరకే ఆ పనిచేశారా? అనే చర్చ జరుగుతున్నది. ఇండస్ట్రీయల్ ఏరియాలో ఆ అధికారి పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ భూములను ఇతర అవసరాల కోసం ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం నిర్ధారించిన ఫీజు ఎక్కువగా ఉందని భావించి, పాలసీలోని అంశాలను విపక్షాలకు లీక్ చేశారని ప్రచారం జరుగుతున్నది.

## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం.. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

కాగా.. ఎమ్మెల్సీ కవిత, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరస్పర ఆరోపణల నేపథ్యంలో ఈ భూ కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని ఐడీపీఎల్ పరిశ్రమకు చెందిన విలువైన భూములను నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్ధీకరించి, వివిధ శాఖల అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగా మేడ్చల్ కలెక్టర్ గుర్తించారు. ఈ విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులు కూడా ఇందులో చిక్కులు తప్పవని జోరుగా చర్చ కొనసాగుతోంది. ఇండస్ట్రియల్ జోన్ అని తెలిసి కూడా.. జీహెచ్‌ఎంసీ , విద్యుత్తు శాఖ, జలమండలి ప్రైవేటు నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పెషల్ ఫోకస్ పెట్టారు. అయితే, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆయన కుమారుడికి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన వారిలో వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన అధికారుల సంఖ్య 50కి పైగా ఉన్నట్లుగా సమాచారం. తాజాగా, ఐడీపీఎల్ భూములపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో మరిన్ని అక్రమాలు బయటకు రానున్నాయి.

## నాలుగు బస్సులకు అంటుకున్న మంటలు.. పలువురు దుర్మరణం!

ఉత్తరప్రదేశ్‌లోని మథురాలో యమునా ఎక్స్‌ప్రెస్‌వే (ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వే)పై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఆగ్రా-నోయిడా లేన్‌లో 127 మైలురాయి వద్ద పొగమంచు కారణంగా మూడు కార్లతో పాటు ఏడు బస్సులు ఒకదాని వెనుక మరొకటి ఢీకొన్నాయి. స్పాట్‌లోనే మంటలు చెలరేగడంతో అన్ని వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. అందులో ఒక రోడ్‌వేస్ బస్సు, మిగతా ఆరు స్లీపర్ బస్సులు ఉన్నాయి. స్థానికుల సమాచారం మేరకు స్పాట్‌కు చేరుకున్న పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ దురెటనలో ఇప్పటి వరకు నలుగురు మ ృతి చెందినట్లు మథురా (రూరల్) ఎస్పీ సురేష్‌చంద్ర రావత్ వెల్లడించారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయని, నాలుగు మ ృతదేహాలను వెలికితీశామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మ ృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## మీరు ఓటు వేయలే.. నేను ఓడిపోయాను.. మహిళా ఓటరుపై అభ్యర్థి దాడి..

గెలుపు ఓటములను సహ ృదయంతో స్వీకరించాల్సిన కొంతమంది ప్రజా ప్రతినిధుల మని చెప్పుకునే వ్యక్తులు సహనం కోల్పోయి విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారు. ఎన్నికలు ముగిసినా దాని తాలూకు పగలు మాత్రం మానడం లేదు. నివురుగప్పిన నిప్పులా గ్రామాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఓడిపోయినవారు గెలిచిన వారి పైన గెలవడానికి సహకరించిన వారి పైన దాడులకు తెగబడుతున్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండగానే ఘర్షణలకు దిగుతూ కేసుల పాలవుతున్నారు. ఆముదాలపల్లి గ్రామంలో గెలిచిన సర్పంచ్ కు మద్దతు తెలిపిన వ్యక్తుల ఇంటి పైకి వెళ్లి ఘర్షణకు దిగిన సంఘటన మరువక ముందే మరో సంఘటన మొలంగూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది.

గ్రామానికి చెందిన దాసరి పద్మ ,ప్రియాంకలు ఎనిమిదవ వార్డులో ఓటర్లు. అయితే ఎనిమిదవ వార్డులో వార్డు మెంబర్ గా పోటీ చేసిన ఖమరున్నిసా ఓడిపోయింది. దానికి కారణం మీ ఇంటి వారు ఓట్లు వేయకపోవడంతోనే నేను ఓడిపోయానని విచక్షణ కోల్పోయి ఓటర్ల ఇంటికి వెళ్లి దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. దాడిలో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. ఇక స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది గాయపడిన మహిళను హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం

## కోఠి మహిళా వర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్


కోఠి మహిళా యూనివర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్‌ను ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశారు. కాలేజీలో విద్యార్థినులను వేధిస్తున్నాడు అంటూ వినోద్ పై ఆరోపణలు వచ్చాయి. హాస్టల్ లో చదువుతున్న విద్యార్థినులే షీ టీమ్‌కు ఫోన్ చేసి వినోద్ వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. అతడి ప్రవర్తన ఇబ్బందికరంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. యాజమాన్యం కూడా అతడికే మద్దతుగా ఉందని, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. తమనకు పర్సనల్ గా టార్గెట్ చేస్తారనే ఫిర్యాదు చేయలేకపోతున్నామని చెప్పారు.

తమపేర్లు బయటపెట్టవద్దని కోరారు. ప్రతి విద్యార్థిని ఇబ్బందిపెట్టేలా వినోద్ ప్రవర్తన ఉందని చెప్పారు. రంగలోకి దిగిన షీ టీమ్ ప్రిన్సిపాల్‌ను ఘటనపై ఆరా తీసింది. అయితే మొదట ప్రిన్సిపాల్ మీడియాతో మాట్లాడుతూ తమకు వినోద్ పై విద్యార్థినుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. విద్యార్థినులను సంప్రదించినా వాళ్లు అతడి గురించి పాజిటివ్ గానే మాట్లాడుతున్నారని అన్నారు. ఇక తాజాగా వినోద్‌ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మృతి..

గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మ ృతి చెందిన ఘటన షాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. షాబాద్ గ్రామానికి చెందిన చిల్కమర్రి జంగయ్య సోమవారం రాత్రి ఇంట్లో అన్నం తింటూ ఉండగా స్వరం పడి మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జంగయ్య ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్, షాబాద్ మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## టీజీ టెట్ -2026 పరీక్షల షెడ్యూల్ విడుదల..




తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీ టెట్ -జనవరి 2026) కు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. ఈ పరీక్షలను 2026 జనవరి 3 నుంచి జనవరి 20 వరకు మొత్తం 9 రోజుల పాటు 15 సెషన్లలో నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌లో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎగ్జామ్ ఉంటుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.

టీజీ టెట్-2026కు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ పరీక్ష షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు. పరీక్షల తేదీలు, సెషన్ల వివరాలతో కూడిన పూర్తి షెడ్యూల్‌ను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీ టెట్ చైర్మన్ తాజాగా ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ముందస్తుగా పరీక్షకు సిద్ధమవ్వాలని, హాల్ టికెట్, ఇతర సూచనలను గమనించాలని అధికారులు సూచించారు.

## ఐడీపీఎల్ భూముల ఆక్రమణలపై విచారణ జాగృతి విజయమే: కవిత



తెలంగాణ జాగ ృతి పోరాటాలతోనే ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణకు ప్రభుత్వం ఆదేశించారని జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ జాగ ృతి విజయమేనని అన్నారు. జనంబాట కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా జర్యటన సందదఠరేగా ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయాన్ని ప్రజలు తన ద ృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆ విషయాలనే తాను మీడియా ముఖంగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు.

ప్రభుత్వం స్పందించి విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కలిపి విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ విచారణలో నిజాలను నిగ్గు తేల్చాలన్నారు. తమ కుటుంబం పై రాజకీయ కారణాలతో ప్రత్యర్థులు చేసిన తప్పుడు ఆరోపణలు కూడా తేలిపోతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ విచారణల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ భూములను అక్రమార్కుల చెర నుండి విడిపించాలని చెప్పారు. ఆ భూములన్నీ ప్రజలకే చెందాలని కవిత డిమాండ్ చేశారు.

# పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెరుగైన ఏర్పాట్లు

### అధికారులను అభినందించిన ఎలక్షన్ అబ్జర్వర్ రవికిరణ్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్





తెలుగు గళం న్యూస్ జనగామ: గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎలక్షన్ అబ్జర్వర్ రవికిరణ్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.రేపు జరగనున్న గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను మంగళవారం ఎలక్షన్ అబ్జర్వర్ రవికిరణ్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రిసైడింగ్ అధికారులు మరియు ఇతర సిబ్బంది తమకు అందజేసిన పోలింగ్ సామాగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని సూచించారు.ఆయా గ్రామ పంచాయితీల పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సామాగ్రిని ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు.రిజర్వ్ కౌంటర్‌లో ఎంతమంది అధికారులు రిపోర్ట్ చేశారో పరిశీలించి,అవసరమైన గ్రామ పంచాయితీలకు వారిని విధులకు కేటాయిస్తామని తెలిపారు.స్పెషల్ కౌంటర్‌లో బ్యాలెట్ పేపర్లు,పోలింగ్‌కు అవసరమైన వివిధ ఫారాలు,కవర్లు తదితర సామాగ్రిని పరిశీలించారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్ట్ చేసిన అనంతరం రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయితీలకు పోలింగ్ మెటీరియల్‌తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు.ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు ఇతర పోలింగ్ అధికారులకు ఏవైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన గ్రామ పంచాయితీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని,రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఎలక్షన్ అబ్జర్వర్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముదగుండ్ల లక్ష్మయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు


### సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



తెలుగు గళం న్యూస్ మద్దిరాల: సీనియర్ కమ్యూనిస్టు నాయకులు,తుంగతుర్తి మాజీ జడ్పిటిసి మురగుండ్ల లక్ష్మయ్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మద్దిరాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మురగుండ్ల లక్ష్మయ్య (75) గుండెపోటుతో హైదరాబాద్‌లో మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన ముకుందాపురానికి తీసుకువచ్చిన సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి ఆయనకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు.నిరుపేద కుటుంబంలో జన్మించిన మురగుండ్ల లక్ష్మయ్య తన జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు.ముకుందాపురం గ్రామ ఉపసర్పంచ్‌గా,సర్పంచ్‌గా,ఎంపీటీసీగా,నూతనకల్ వైస్ ఎంపీపీగా,తుంగతుర్తి జడ్పిటిసిగా వివిధ ప్రజాప్రతినిధి పదవుల్లో సేవలందించారన్నారు.గ్రామంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులను కదిలించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు.తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం సహకారంతో 270 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారని,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ద్వారా దళితులకు 70 ఇళ్లను మంజూరు చేయించారని గుర్తు చేశారు.సీపీఎం పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శిగా 20 సంవత్సరాల పాటు సేవలందించారని,తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల పక్షానే నిలిచిన నాయకుడిగా మురగుండ్ల లక్ష్మయ్య నిలిచారని పేర్కొన్నారు.జెన్నారెడ్డి భూములు కొనుగోలు చేసిన వారికి పట్టాలు ఇప్పించేందుకు అనేక ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్,మద్దిరాల,తిరుమలగిరి,నాగారం మండల కార్యదర్శులు పోలోజు సైదులు,గుమ్మడవెల్లి ఉప్పలయ్య,దేవరకొండ యాదగిరి,తుంగతుర్తి మాజీ జడ్పిటిసి తాటి విజయమ్మ,నాయకులు ఓరుగంటి అంతయ్య,అంజపల్లి లక్ష్మయ్య,బొజ్జ శ్రీను,మద్దెల కోటయ్య,శివరాత్రి మల్లయ్య,గాజు గళ్ల ముత్తయ్య,బండమీది ఎల్లయ్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పని కల్పించే బాధ్యత నుంచి తప్పించుకునేందుకే కేంద్రం కొత్త బిల్లు

- కాంట్రాక్టర్లు,భూస్వాములకు మేలు చేసే బిల్లును రద్దు చేయాలి
- రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా బిల్లు కాపీల దగ్ధం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: వ్యవసాయ కార్మిక సంఘాలు,వామపక్షాల పోరాటాల ఫలితంగా యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి “వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అవిజిక మిషన్ (గ్రామీణ) బిల్లు-2025 గా తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ బిల్లుకు వ్యతిరేకంగా రేపు,ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా,మండల కేంద్రాలలో బిల్లు కాపీలను దగ్ధం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.పని కల్పించే బాధ్యత నుంచి తప్పించుకునేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త బిల్లును తీసుకొచ్చిందని సంఘం విమర్శించింది.వంద రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం,ఇప్పటివరకు 90 శాతం నిధులు ఇచ్చేది కాగా,ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇస్తామని,మిగతా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని ప్రతిపాదించడం ద్వారా తన బాధ్యత నుంచి తప్పించుకుంటోందని ఆరోపించింది.గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్న కాలంలో 60 రోజుల పాటు పనులు నిలిపివేస్తామని ప్రతిపాదించడం,పని అడిగిన వెంటనే ఇవ్వాలి అనే ఉపాధి హామీ చట్ట మౌలిక సూత్రానికి విరుద్ధమని స్పష్టం చేసింది.అలాగే నిరుద్యోగ భృతి,వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని చెప్పడం అత్యంత అన్యాయమని పేర్కొంది.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల గత సంవత్సరం చేసిన పనులకు కూడా వేతనాలు రాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది.పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఉపాధి హామీ పనులను నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేసింది.డిజిటలైజేషన్,కేవైసీ అప్‌డేట్,ఆధార్-బ్యాంక్ ఖాతా-జాబ్ కార్డు లింకింగ్ పేరుతో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లక్షలాది జాబ్ కార్డులను రద్దు చేసి,కోట్లాది పేదలను ఉపాధి నుంచి దూరం చేస్తున్నారని ఆరోపించింది.మెటీరియల్ కాంపోనెంట్ పేరుతో నిధులను 22 శాతం నుంచి 49 శాతానికి పెంచి,కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తూ పేద కూలీల హక్కులను హరించారని పేర్కొంది.గ్రామీణ పేదలకు దక్కాల్సిన ఉపాధి నిధులను భూస్వాములు, కాంట్రాక్టర్లకు మేలు చేసేలా మార్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును తీసుకువస్తోందని,దీనిని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జి.నాగయ్య,కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు డిమాండ్ చేశారు.

# గ్రామాల అభివృద్ధికి కేంద్రం వెంటనే నిధులు విడుదల చేయాలి

### గ్రామ సమస్యల పరిష్కారానికి నూతన సర్పంచులు కృషి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్




తెలుగు గళం న్యూస్ జనగామ/జఫర్గడ్,డిసెంబర్ 16: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ డిమాండ్ చేశారు.జనగామ జిల్లా జఫర్గడ్ మండలం తమ్మడపల్లి (జి) గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎం సమావేశానికి నక్క యాకయ్య అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా హాజరైన ఎండి అబ్బాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటికే మొదటి,రెండో విడత సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యాయని,మూడో విడత ఎన్నికలు త్వరలో జరగనున్నాయని తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా నిధుల లేమితో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.గ్రామాల్లో పేరుకుపోయిన మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలతో కలిసి పనిచేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామపంచాయతీలలో సిపిఎం పార్టీకి చెందిన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు ఎన్నికయ్యారని తెలిపారు.సిపిఎం ప్రజాప్రతినిధులు ఉన్న గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ,ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తమ్మడపల్లి(జి)ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజును శాలువాతో సన్మానించి పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు అభినందనలు తెలిపారు.

“సిపిఎం తమ్మడపల్లి (జి) గ్రామ కార్యదర్శిగా వేల్పుల రవి బాధ్యతలు స్వీకరణ”: సిపిఎం సీనియర్ గ్రామ నాయకులు వేల్పుల రవి పార్టీ నూతన గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ..గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామాభివృద్ధికి సిపిఎం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు,జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా,మండల కమిటీ సభ్యులు,ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు,రాపర్తి రజిత,గ్రామ కార్యదర్శి వేల్పుల రవి,గ్రామ నాయకులు వడ్లకొండ రాజు,చిలువేరు మల్లేష్,గుర్రపు శృతి,ఎండి శంశోద్దీన్,పులిగిల్ల నాగరాజు,అన్నేపు ప్రభాకర్,ఎండి వసీం,సొన్నాయిల ప్రభాకర్,కత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో కొత్త ట్రెండ్‌గా ‘హుష్-డేటింగ్’

### యువతలో గోప్య సంబంధాలకు డిజిటల్ యుగం బాటలు



తెలుగు గళం న్యూస్,హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో యువతీ-యువకుల మధ్య ‘హుష్-డేటింగ్’ అనే కొత్త ట్రెండ్ వేగంగా చర్చనీయాంశంగా మారుతోంది.కుటుంబాల నిఘా,సామాజిక ఒత్తిళ్లు పెరుగుతున్న నేపథ్యంలో తమ ప్రేమ,స్నేహ సంబంధాలను పూర్తిగా గోప్యంగా కొనసాగించేందుకు యువత కొత్త మార్గాలను అనుసరిస్తోంది.బయటకు కనిపించకుండా,ఎవరికీ అనుమానం రాకుండా డేటింగ్ సాగించడమే ‘హుష్-డేటింగ్’ ప్రత్యేకతగా మారింది.ఈ ట్రెండ్‌లో భాగంగా యువత సాధారణ సోషల్ మీడియా అకౌంట్లకు బదులు ప్రత్యేకంగా రూపొందించిన ఆన్‌లైన్ ప్రొఫైల్స్‌ను వినియోగిస్తోంది.ఇంటి పెద్దలకు తెలియకుండా ఉండేందుకు సీక్రెట్ గ్రూప్ చాట్స్,ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌లు,డిసపియర్ అయ్యే మెసేజింగ్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారు.బహిరంగంగా మాట్లాడకుండా ‘హుష్’అనే భావనతోనే కమ్యూనికేషన్ కొనసాగిస్తూ,వ్యక్తిగత సమాచారాన్ని అత్యంత జాగ్రత్తగా షేర్ చేస్తున్నారు.కలిసే విషయంలో కూడా యువత ముందస్తు ప్రణాళికతో వ్యవహరిస్తోంది.జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను దూరంగా ఉంచుతూ,గచ్చిబౌలి,మాదాపూర్ పరిసరాల్లోని పబ్లిక్ కాఫీ షాపులు,ఓపెన్ స్పేస్‌లు వంటి చోట్లను ఎంచుకుంటున్నారు.అక్కడ కూడా ఎక్కువసేపు ఉండకుండా,సాధారణ మిత్రుల్లా కనిపించేలా జాగ్రత్తలు తీసుకుంటూ కలుస్తున్నారు.సోషల్ నిపుణుల అభిప్రాయం ప్రకారం,ఇది పూర్తిగా డిజిటల్ యుగ ప్రభావమే.ఒకవైపు స్వేచ్ఛను కోరుకునే యువత,మరోవైపు కుటుంబ పరిమితులు-ఈ రెండింటి మధ్య ఏర్పడిన సమతుల్యతే ‘హుష్-డేటింగ్’గా రూపాంతరం చెందిందని వారు చెబుతున్నారు.నగర జీవనశైలి మారుతున్న కొద్దీ,ఇలాంటి సీక్రెట్ ట్రెండ్స్ మరింత విస్తరించే అవకాశముందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.మొత్తానికి,హైదరాబాద్ యువతలో వ్యక్తిగత స్వేచ్ఛ,గోప్యతకు ప్రాధాన్యం పెరుగుతున్న తరుణంలో‘ హుష్-డేటింగ్’ నగర సంస్కృతిలో ఒక కొత్త అధ్యాయంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/డిసెంబర్ 16 వరంగల్ జిల్లా:వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా, ఏఎంసీ.చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుఅబ్బీడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోషాల వెంకన్న గౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్రములో బీజేపీ ప్రభుత్వం మోదీ సర్కార్ దురుద్దేశం మరియు చట్ట విరుద్ధ చర్యలు పూర్తిగా బట్ట బయలు అయ్యాయి యంగ్ ఇండియన్ కేసులో కాంగ్రెస్ నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఈడి చేపట్టిన విచారణను మరియు గౌరవ న్యాయస్థానం పూర్తిగా చట్ట విరుద్ధమని మరియు దురుద్దేశపురితామని తేల్చింది. ఈడి కేసు పరిధికి అతీతమైనది అని ఎఫ్.ఐ.ఆర్.లేకుండా కేసు ఉండ దని కోర్టు తీర్పు ఇచ్చింది.గత దశాబ్దాల కాలంగా మోదీ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్ష పార్టీపై రాజకీయ ప్రేరేపితంగా సాగిస్తున్న ఈ విచారణ భారతదేశ ప్రజల ముందు బట్ట బయలు అయింది.మానిలాండరింగ్ కేసు లేదు నేర పూరిత ఆదాయం లేదు, ఆస్తుల బదిలీ లేదు,ఇవ్వన్నీ రాజకీయ కక్ష సాధింపు అని కోర్టు తెలిచింది.మోదీ, అమిత్ షా కుట్రలు ఓడి పోయాయి ప్రతి భారతీయుడి హక్కుల కోసం పోరాడటానికి కట్టు బడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకే ధర్మము ముందు అధర్మము ఓడిపోయింది. అని అన్నారు.

# పోర్టర్ ఆన్‌లైన్ యాప్ డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### కే.అజయ్ బాబు,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు,ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ)




తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: పోర్టర్ ఆన్‌లైన్ వ్యాపార యాప్‌లో భాగస్వామి డ్రైవర్లుగా పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.అజయ్ బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పోర్టర్ డ్రైవర్లు ప్రజాభవన్‌కు చేరుకుని వినతిపత్రం సమర్పించారు.ఈ వినతిపత్రాన్ని ప్రజావాణి కార్యక్రమ ఇన్‌చార్జి,రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి మరియు రాష్ట్ర నోడల్ అధికారి దివ్య దేవరాజన్ (భారత పరిపాలనా సేవాధికారి)లకు అందజేశారు.ఈ సందర్భంగా కే.అజయ్ బాబు మాట్లాడుతూ..అక్రమంగా విధిస్తున్న సస్పెన్షన్లను వెంటనే రద్దు చేయాలని,పోర్టర్ యాజమాన్యం వసూలు చేస్తున్న 12 నుంచి 19 శాతం కమిషన్‌ను తగ్గించి 5 నుంచి 8 శాతం మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్లకు ఏదైనా సమస్య ఎదురైన వెంటనే పరిష్కరించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి డ్రైవర్‌కు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా,ఐదు లక్షల రూపాయల జీవిత బీమా కల్పించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రవాణా డ్రైవర్ల కోసం ప్రభుత్వమే ఒక రవాణా యాప్‌ను నిర్వహించాలని,ప్రైవేట్ పోర్టర్ యాప్‌ల దోపిడీని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకుడు ఉమేష్ రెడ్డి అధ్యక్షత వహించగా,బి.మహేష్ కూడా మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ముప్పై వేల మంది రవాణా డ్రైవర్లు ప్రస్తుతం ప్రైవేట్ పోర్టర్ యాప్ ద్వారా సరుకులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నారని తెలిపారు.డీజిల్ ధరలు పెరిగినా రవాణా చార్జీలు పెంచకపోవడం వల్ల డ్రైవర్లపై శ్రమ దోపిడీ జరుగుతోందని,అందుకే ప్రభుత్వమే రవాణా యాప్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.చర్చల అనంతరం డ్రైవర్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని డాక్టర్ జి.చిన్నారెడ్డి,దివ్య దేవరాజన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి.కలీం, ఉపాధ్యక్షుడు ముఖేష్ శర్మ, సహాయ కార్యదర్శులు ఎండి.మాజిద్, ఎండి.మోయిన్, పోర్టర్ యూనియన్ నాయకులు శివకుమార్, సిరాజ్, బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పంతిని గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డు మెంబర్లకు అభినందనలు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.వన్నాల వెంకట రమణ

తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట డిసెంబర్ 16: వరంగల్ జిల్లా,వర్ధన్నపేట నియోజకవర్గంలోని పంతిని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ రామ్ భూపాల్ (కన్నయ్య)తో పాటు వార్డు మెంబర్లకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ ఎన్నికల్లో 3వ వార్డు మెంబర్-గుంటి రజిత,4వ వార్డు మెంబర్-కళ్లేపు రాఘవీర్,5వ వార్డు మెంబర్-సాంబరాజు,6వ వార్డు మెంబర్-పొన్న వాసవి,7వ వార్డు మెంబర్%-%ముంజ రజిత,8వ వార్డు మెంబర్-అమీర్ పాషా,10వ వార్డు మెంబర్ -మోడెం మహేందర్ విజయం సాధించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ రామ్ భూపాల్ వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించిందని,రెండో విడతలో జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించిందని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నాయకులు,కార్యకర్తలు గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించడంలో పార్టీ విజయవంతమైందని,అభ్యర్థుల చరిష్మ కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని



కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో బీజేపీ ప్రాబల్యం మరింత పెరగడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని కలిసిన సర్పంచ్‌లు

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన నూతన సర్పంచ్,నాయకులు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, వార్డు సభ్యులతో పాటు గణపురం మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్, వార్డు మెంబర్లు గుండు సుభాష్, జంజర్ల సుభద్ర శ్రీను, ఎంకటి దేవేందర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు అలాగే వారి గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.అనంతరం ఎస్ఎం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి, మారేపల్లి సూర్యప్రకాష్, ఎల్లగొండ సతీష్, దండ్రే రణపతి, మద్రి అశోక్‌లు మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఖమ్మం మధ్యగేటు వద్ద ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్

### భూసేకరణ పూర్తయితే వెంటనే పనులు - దక్షిణ మధ్య రైల్వే స్పష్టం

### ఫలించిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కృషి



తెలుగు గళం న్యూస్ ఖమ్మం: ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా భావిస్తున్న మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గాంధీ చౌక్-కమాన్ బజార్‌లను కలిపే కీలక మార్గంలో ఉన్న ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వెల్లడించారు. అయితే, ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసి రైల్వే శాఖకు అప్పగిస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల వినతిని దృష్టిలో ఉంచుకుని, మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని కోరుతూ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గత నెలలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు వినతిపత్రం సమర్పించారు. ఈ వినతికి స్పందించిన రైల్వే జీఎం, ఖమ్మం%-%పందిళ్లపల్లి మధ్య ఉన్న 104వ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించేందుకు రైల్వే శాఖ సిద్ధంగా ఉందని లేఖ ద్వారా తెలియజేశారు.అయితే, ఆర్వోబీ నిర్మాణం భూసేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, ఆ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి రైల్వే శాఖకు అప్పగించాలని కోరినట్లు జీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, అక్కడి నుంచి అనుమతులు లభించిన వెంటనే బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.మధ్యగేటు వద్ద ఆర్వోబీ నిర్మాణం పూర్తయితే గాంధీ చౌక్, కమాన్ బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా, నగర వ్యాపార కేంద్రాలకు మరింత సులభమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఖమ్మం నగర అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ మైలురాయిగా నిలవనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కోటి బీమా కోసం అమానుష హత్య

### ప్రియురాలికి మెసేజ్‌లు.. నిందితుడి ప్లాన్ భగ్నం



తెలుగు గళం న్యూస్ మహారాష్ట్ర లాతూర్: రూ. కోటి విలువైన జీవిత బీమా డబ్బులు కాజేయాలనే లోభంతో ఓ వ్యక్తి అమాయకుడైన హిచ్‌హైకర్‌ను దారుణంగా హత్య చేసిన ఘటన మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో కలకలం రేపింది. తాను చనిపోయినట్టుగా కుటుంబ సభ్యులు, బీమా సంస్థను నమ్మించాలనే ఉద్దేశంతో నిందితుడు పథకం రచించగా, ప్రియురాలికి పంపిన మెసేజ్‌లే అతడిని పోలీసుల చెంతకు చేర్చాయి.పోలీసుల వివరాల ప్రకారం, చవాన్ అనే వ్యక్తి ఇంటి లోన్ భారంతో కుదేలై, రూ. కోటి బీమా మొత్తాన్ని దక్కించుకునేందుకు ఈ నేరానికి పాల్పడ్డాడు. శనివారం గోవింద్ యాదవ్ అనే వ్యక్తికి లిఫ్ట్ ఇచ్చిన చవాన్, అతడు మద్యం మత్తులో ఉండటాన్ని గమనించి తన కారులో డ్రైవర్ సీటులో కూర్చోబెట్టి సజీవ దహనం చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.మృతదేహం తనదేనని అందరూ నమ్మేలా సంఘటన స్థలంలో తన బ్రాస్‌లెట్‌ను కూడా వదిలేశాడు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు చవాన్ మృతి చెందినట్టుగా భావించారు. అయితే, ఈ ఘటన అనంతరం కూడా చవాన్ తన ప్రియురాలికి తరచూ మెసేజ్‌లు పంపడం పోలీసులకు అనుమానంగా మారింది. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు మొబైల్ ట్రాకింగ్, కాల్ డేటా విశ్లేషణ ద్వారా అతడి కదలికలను గుర్తించారు. అనంతరం చవాన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, కోటి బీమా డబ్బుల కోసమే హత్యకు పాల్పడినట్లు నిజం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై లాతూర్ జిల్లా ఎస్పీ అమోల్ తాంబే మాట్లాడుతూ, చవాన్‌పై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నేరానికి సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, ఈ కుట్రలో మరెవరైనా పాత్రధారులు ఉన్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని వెల్లడించారు.బీమా డబ్బుల కోసం అమాయకుడి ప్రాణం తీసిన ఈ ఘటన మానవత్వాన్ని దిగజార్చిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టెక్నాలజీ ఆధారాలతో నిందితుడిని పట్టుకున్న పోలీసులు, ఇలాంటి నేరాలకు పాల్పడేవారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ తల్లికి అవమానం

### గ్లోబల్ సమ్మిట్ ముగిసిన వెంటనే విగ్రహాన్ని కింద పడేసిన ఘటనపై విమర్శలు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా చెప్పుకునే 'తెలంగాణ తల్లి' విగ్రహానికి జరిగిన అవమానం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఫ్యూచర్ సిటీ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం ముగిసిన వెంటనే అక్కడ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిబ్బంది కింద పడేసిన ఘటన కలకలం రేపింది.సమాచారం ప్రకారం, అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం, సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విగ్రహాన్ని గౌరవంగా తొలగించకుండా కింద పడేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ దృశ్యాలు బయటకు రావడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఉద్యమ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఇలాంటి రీతిలో అవమానించడం దురదృష్టకరమని వివిధ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఒకవైపు తెలంగాణ తల్లి పేరుతో గొప్పగా ప్రసంగాలు చేయడం, మరోవైపు అదే ప్రతీకను నిర్లక్ష్యంగా చూసే వైఖరి సరైనదేనా అని ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై రాజకీయ, సామాజిక సంఘాలు స్పందిస్తూ బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం పట్ల కనీస గౌరవం చూపకపోవడం ప్రజాభిప్రాయాన్ని దెబ్బతీస్తుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరమని వారు పేర్కొన్నారు.మొత్తానికి, గ్లోబల్ సమ్మిట్ ముగిసిన వెంటనే చోటుచేసుకున్న ఈ ఘటన తెలంగాణ తల్లి గౌరవంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి నిజానిజాలను వెల్లడించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అజాంజాయి మిల్ కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

### అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



తెలుగు గళం న్యూస్ వరంగల్: అజాంజాయి మిల్ కార్మికుల కోసం కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ..కార్మికులకు ఉపయోగపడే కార్మిక భవన నిర్మాణాన్ని సంవత్సరాలుగా ఆలస్యం చేయడం అన్యాయమని విమర్శించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ మాట్లాడుతూ..కార్మికుల ఐక్య ఉద్యమంతోనే హక్కులు సాధ్యమవుతాయని అన్నారు.ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ..కార్మిక సంక్షేమానికి సంబంధించిన భవన నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీష్ మాట్లాడుతూ..కార్మికుల సమస్యలపై అన్ని పార్టీలూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఐక్యంగా పని చేయాలి


## ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు ఐక్యంగా పనిచేసి, ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు సోమవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యతగా ఉండాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి దశ విజయవంతంగా పూర్తయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా వంటి పథకాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహానికి గురికాకుండా భవిష్యత్తులో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు.అంతకుముందు గ్రామాల వారీగా వచ్చిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి స్వీట్లు తినిపించారు.ప్రతిగా ఎమ్మెల్యే కూడా నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశం గ్రామాల అభివృద్ధి దిశగా సమిష్టి కృషికి నాంది పలికిందని హాజరైన నాయకులు అభిప్రాయపడ్డారు.





# షాహీ ఎక్స్‌పోర్ట్‌లో ఎందుకీ నిరసన సెగలు?

## గత తొమ్మిది రోజులుగా రోడ్డెక్కిన రెండు వేల మంది కార్మికులు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: హైదరాబాద్‌లోని షాహీ ఎక్స్‌పోర్ట్ గార్మెంట్ పరిశ్రమలో గత తొమ్మిది రోజులుగా సుమారు రెండు వేల మంది కార్మికులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్నారు.ఈ నిరసనకు వెనుక ఎలాంటి కార్మిక సంఘం గానీ,రాజకీయ నాయకుడు గానీ లేకపోయినా,కార్మికులలో పేరుకుపోయిన ఆగ్రహమే ఒక్కసారిగా ఉవ్వెత్తున బయటకు వచ్చింది.గత పదమూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమ జీతాల్లో ఎలాంటి గణనీయమైన పెరుగుదల లేదని కార్మికులు వాపోతున్నారు.2012లో విడుదలైన జీవో ప్రకారం నెలకు రూ.9,000 వేతనం అప్పట్లో ఇచ్చినా,ధరలు విపరీతంగా పెరిగిన నేటికీ అదే వేతనం కొనసాగుతుండటం తీవ్ర అన్యాయమని వారు ఆరోపిస్తున్నారు.నైపుణ్యం ఉన్న కార్మికులు,కొత్తగా చేరిన కార్మికులు అందరికీ ఒకే వేతనం ఇవ్వడం మరింత అన్యాయమని చెబుతున్నారు.తిరగబడతారని అనుకున్న కొంతమందికి 'సూపర్‌వైజర్' హోదా పేరుతో రూ.5,000 పెంచి మిగిలిన కార్మికులను పక్కన పెట్టారని ఆరోపించారు.

"షాహీ ఎక్స్‌పోర్ట్‌లో పని విధానం": షాహీ ఎక్స్‌పోర్ట్ నుంచి విదేశాలకు గార్మెంట్స్ ఎగుమతి అవుతాయి.డాలర్లలో వ్యాపారం సాగుతుంది. ఒక్కో సెక్షన్‌లో 400-500 మంది కార్మికులు పనిచేస్తుంటారు.ఒక్క లైన్‌లో సుమారు 70 మంది ఉండగా,మొత్తం 16 లైన్లు కుట్టు విభాగంలో ఉన్నాయి.కట్టింగ్,ఐరనింగ్,క్లీనింగ్ వంటి విభాగాలు వేర్వేరుగా ఉంటాయి.ఒక్క గంటలో ఒక లైన్ 100 చొక్కాలు తయారు చేస్తుందని,ఒక్క చొక్కా విలువ సుమారు రూ.10,000 కాగా,షార్ట్ ధర రూ.5,000 వరకు ఉంటుందని కార్మికులు తెలిపారు.

"అత్యధిక పని ఒత్తిడి-మహిళలపై వేధింపులు": 8 గంటల్లో చేయాల్సిన పనిని కేవలం 4 గంటల్లో పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు.అధిక ఉత్పత్తి సాధిస్తే కార్మికులకు ఎలాంటి లాభం లేకపోగా,సూపర్‌వైజర్లకే ఇన్సెంటివ్ లభిస్తోందని తెలిపారు.టార్గెట్ పూర్తి కాకపోతే జీఎం ముందు అవమానించి, బూతులు తిడుతున్నారని మహిళా కార్మికులు వాపోయారు.ఒక మహిళా కార్మికురాలిని దారుణంగా దూషించడంతో ఆమె మనోవేదనకు గురై,ఆమె భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన కూడా చోటుచేసుకున్నట్లు తెలిపారు.ఆ తర్వాత ఆమెను బలవంతంగా రాజీనామా చేయించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.మహిళలకు పని సమయంలో మూత్రశాలలకు వెళ్లనివ్వకపోవడం,నీరు తాగకుండా పని చేయాల్సిన పరిస్థితి కల్పించడం,టార్గెట్ కోసం భోజనం కూడా మానేయాల్సి రావడం వంటి అనేక అవమానకర పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఆరోగ్య సమస్యలతో డాక్టర్ వద్దకు వెళితే సగం మాత్ర మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెళ్లి కాని యువతులకు హాస్టల్ వసతి కల్పిస్తామంటూ అధికంగా పని చేయించుకుంటున్నారని,సమస్యలు చెప్పితే సౌకర్యాలన్నీ రద్దు చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు.

"వేతనాల అసమానత": 14 సంవత్సరాల అనుభవం ఉన్న కార్మికులకు నెలకు కేవలం రూ.12,000 మాత్రమే ఇస్తుండగా, సూపర్‌వైజర్లకు రూ.30,000,కొత్తగా చేరిన కొందరికి రూ.23,000 చెల్లిస్తున్నారని తెలిపారు.కనీసం రూ.15,000 నుంచి రూ.18,000 వరకు వేతనం పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

"కారణం:కనీస వేతనాల జీవోల సవరణ లేకపోవడం": గత 13 సంవత్సరాలుగా కనీస వేతనాల జీవోలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం (కేసీఆర్) సవరించలేదని,అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు సవరణ చేపట్టలేదని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి.దీని ఫలితంగానే నేడు షాహీ కార్మికులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ నిరసనకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి.కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొంటూ,అఖిల కార్మిక సంఘాల ఐక్య వేదిక సంఘీభావం తెలిపింది.



-ఆర్.బి.ప్రసాద్

99482 30396

# జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఆత్మకూరు లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్**





తెలుగు గళం న్యూస్ హనుమకొండ: హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు.డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు: 04 ఆత్మకూర్, దామెర,నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా,ఇందులో గ్రామ పంచాయతీలు - 67 (మొత్తం 68, ఏకగ్రీవం - 1 పూర్తి గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు - 563 (మొత్తం - 634, ఏకగ్రీవం -71) ఓటర్లు : 111822 (పు :54293 స్త్రీ : 57528, ఇతర : 1) ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ - 626, ఓ. పి. ఓలు - 897 ఉన్నారు. మొత్తం సిబ్బంది - 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు.బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి.మొదటి,రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి.సర్పంచ్,వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు






తెలుగు గళం న్యూస్ హనుమకొండ: గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు.హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు,మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల,శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర,తహసిల్దార్ ప్రవీణ్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారి జయంతి,నడికూడ ఎంపీడీవో రామకృష్ణ,ఇతర అధికారులు పాల్గొన్నారు.





## వింటర్‌లో కర్డ్ తింటున్నారా..? అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!



హెల్త్ న్యూస్, **16** డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): శీతాకాలంలో చాలా మంది పెరుగు తింటుంటారు. అయితే చాలా మందికి వింటర్‌లో కర్డ్ తినోచ్చా తింటే ఏమైనా ప్రాబ్లం ఉంటుందా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తుంటారు. మరి శీతాకాలంలో పెరుగు తీసుకోవచ్చో లేదో ఇప్పుడు మనం చూద్దాం.. బేసిక్‌గా ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే పెరుగును తీసుకోవడం మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయితే దీనిని శీతాకాలంలో తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు సమస్యలను కలిగిస్తుందని చాలా మంది భయపడుతుంటారు. కానీ, సీజన్‌తో పనిలేకుండా పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే చలికాలంలో తప్పు సమయంలో తింటే ఇబ్బంది కలగవచ్చు. సాధారణంగా పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కానీ సరిగ్గా తీసుకోకపోతే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. పెరుగును సాధారణ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే తినాలని గుర్తుంచుకోండి. ఉదయం పూట పెరుగు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రోటీన్, కాల్షియం, రిబోఫ్లేవిన్, విటమిన్ **బి6**, విటమిన్ **బి12** వంటి ముఖ్యమైన పోషకాలతో కర్డ్ నిండి ఉంది. ఈ పోషకాలు రోజువారీ శరీర విధులకు సహాయపడతాయి. జీవక్రియను మెరుగుపరుస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని బలపరుస్తాయి. పెరుగు పోషక విలువలు మెరుగైన రోగనిరోధక శక్తికి, జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగుల సమతుల్యతను కాపాడటం ద్వారా, శరీర సహజ రక్షణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా అనేక సాధారణ సమస్యలను తగ్గించవచ్చు. అయితే చలికాలంలో పోషకాహార నిపుణులు పెరుగును పగటిపూట తినమని చెబుతున్నారు. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల శరీరం దాన్ని సులభంగా జీర్ణం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. చల్లబరిచే, పోషక లక్షణాలను పూర్తిగా ఉపయోగించుకోవచ్చు. పెరుగులో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని కాపాడటానికి అవసరమైన రెండు ముఖ్యమైన ఖనిజాలు. రోజూ పగటిపూట తీసుకోవడం వల్ల ఎముకల సాంద్రత, మొత్తం అస్థిపంజర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పెరుగు తక్కువగా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. మృత కణాలను తొలగిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొడిబారడం, మందగించటానికి పేరుగాంచిన శీతాకాలంలో స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మం కనిపించడానికి సహాయపడుతుంది. ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి కాబట్టి.. రాత్రిపూట పెరుగు తినడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే కొంతమందిలో శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చల్లదనం కారణంగా చలి, దగ్గు, గొంతు నొప్పి లేదా సైనస్ సమస్యలు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. కాబట్టి ఉదయం, మధ్యాహ్నం మాత్రమే పెరుగు తినండి.

## ఊబకాయంతో ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా..?

హెల్త్ న్యూస్, **16** డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): ఒబేసిటీ (అతిగా బరువు పెరగడం) అనేది కేవలం శారీరక రూపాన్ని మాత్రమే కాకుండా, మన మొత్తం ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఒక ప్రధాన సమస్య. ఒబేసిటీ కారణంగా డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్, కొలెస్ట్రాల్ పెరగడం వంటి ప్రమాదకర అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, నిశ్చల జీవనశైలి, నిరంతర ఒత్తిడి వంటి కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఒబేసిటీ బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో సుమారు **38** శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారని అంచనా.

ఊబకాయం వల్ల మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, నిద్రలో శ్వాస ఆగిపోవడం (స్లీప్ అప్నియా), కాలేయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. శారీరక సమస్యలతో పాటు ఆత్మవిశ్వాసం తగ్గడం, డిప్రెషన్, ఒత్తిడి వంటి మానసిక సమస్యలకు కూడా ఒబేసిటీ ఒక ప్రధాన కారణంగా మారుతుందని చెబుతున్నారు. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, **2035** నాటికి ప్రపంచ జనాభాలో దాదాపు **51** శాతం మంది ఒబేసిటీ బారిన పడే అవకాశం ఉందని అంచనాలు సూచిస్తున్నాయి. అందువల్ల ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అదేవిధంగా, ఊబకాయంతో ఉన్న మహిళలకు జన్మించే పిల్లలు కూడా భవిష్యత్తులో స్ట్రోక్, డయాబెటిస్, ఆస్తమా, గుండె జబ్బులు వంటి అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, చురుకైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా ఒబేసిటీని నియంత్రించి మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని వారు సూచిస్తున్నారు. ఈ సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. మీకు ఏవైనా సందేహాలు లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం.




## ఐరన్ తక్కువగా ఉందా..? అయితే ఈ ఆహారాలను తీసుకోండి.. రక్తం కూడా వృద్ధి చెందుతుంది

హెల్త్ న్యూస్, **16** డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): ఆరోగ్యంగా జీవించాలంటే మన శరీరానికి ఎన్నో పోషకాలు అవసరమవుతూ ఉంటాయి. మన శరీరానికి అవసరమయ్యే పోషకాలల్లో ఐరన్ కూడా ఒకటి. శరీరానికి ఆక్సిజన్ ను సరఫరా చేయడంలో, శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో, మెదడు పనితీరును మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ఇలా అనేక రకాలుగా ఐరన్ మనకు సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ లోపించడం వల్ల మనం రక్తహీనతతోపాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన కూడా పడాల్సి వస్తుంది. ఈ మధ్య కాలంలో మనలో చాలా మంది శరీరానికి కావల్సిన ఐరన్ ను పొందడానికి ఐరన్ సప్లిమెంట్స్ ను వాడుతున్నారు.

పాలకూర, కోడిగుడ్లు..

అయితే సప్లిమెంట్స్ కు బదులుగా ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా శరీరానికి కావల్సినంత ఐరన్ ను పొందవచ్చు. ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత ఐరన్ లభిస్తుంది. అలాగే పప్పుదినుసులను తీసుకోవడం వల్ల కూడా శరీరానికి కావల్సిన ఐరన్ తో పాటు ప్రోటీన్ కూడా లభిస్తుంది. అదేవిధంగా కోడిగుడ్డులో కూడా ఎక్కువ




మొత్తంలో ఐరన్ ఉంటుంది. కోడిగుడ్డును తీసుకోవడం వల్ల ఐరన్ తో పాటు శరీరానికి కావల్సిన ఇతర పోషకాలు కూడా లభిస్తాయి. శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి మనకు ఎంతగానో సహాయపడతాయి.

చేపలు, చికెన్..

ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సాల్మన్ చేపలు కూడా ఒకటి. వీటిలో ఐరన్ తో పాటు ఒమెగా **3** ఫ్యాటీ యాసిడ్లు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. ఇక చికెన్ లో కూడా తగిన మొత్తంలో ఐరన్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ తో పాటు ప్రోటీన్ కూడా లభిస్తుంది. చికెన్ తోపాటు మటన్ వంటి ఆహారాల్లో కూడా ఎక్కువ మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఐరన్ లోపంతో బాధపడే వారు కినోవా ధాన్యాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో అధిక మొత్తంలో ఐరన్ తో పాటు అమైనో యాసిడ్లు కూడా ఉంటాయి. కినోవా ధాన్యాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభించడంతో పాటు బరువు కూడా అదుపులో ఉంటుంది.

శనగలు..

సోయాటోఫులో కూడా అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది. మాంసాహారం తీసుకోని వారు సోయాటోఫును తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ఐరన్ లభిస్తుంది. ఇక శనగలల్లో కూడా అధిక మొత్తంలో ఐరన్ ఉంటుందని చెప్పవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ఐరన్ సహజంగా లభిస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తహీనత సమస్యలు రాకుండా ఉంటాయి.

## డబుల్ సెంచరీతో రెచ్చిపోయిన అభిగ్యాన్.. మలేషియాపై టీమిండియా భారీ విజయం..!




స్పోర్ట్స్ న్యూస్, 16 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): అండర్ -19 ఆసియా కప్‌లో భారత కుర్రాడు అభిగ్యాన్ కుందు (209) డబుల్ సెంచరీతో చెలరేగాడు. మంగళవారం మలేషియా బౌలర్లను ఊచకోత కోస్తూ 9 సిక్సర్లతో రెచ్చిపోయి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. వేదాంత్ త్రివేది(90) మెరుపులు తోడవ్వడంతో నాలుగొందలు కొట్టిన యువ భారత్.. అనంతరం ప్రత్యర్థిని 93కే ఆలౌట్ చేసి.. 315 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. హ్యాట్రిక్ విజయాలతో అయుష్ మాత్రే సేన గ్రూప్ ఏలో అగ్రస్థానంతో సూపర్ 8కు చేరువైంది. అండర్ -19 ఆసియా కప్‌లో భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. ఇప్పటికే యూఏఈ, పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా మూడో మ్యాచ్‌లో మలేషాయాను వణికించింది. దుబాయ్‌లోని సెవెన్స్ అకాడమీలో మంగళవారం కుర్రాళ్లు చితక్కొట్టగా 7 వికెట్ల నష్టానికి 408 పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(50) అర్ధ శతకంతో శుభారంభమివ్వగా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(14), విహాన్ మల్హోత్ర(7) లు విఫలమయ్యారు. 87 పరుగులకే మూడు వికెట్లు పడిన వేళ భారత్ రెండొందలకు పైగా చేస్తుందనిపించింది. కానీ, మలేషియా బౌలర్లపై విరుచుకుపడిన అభిగ్యాన్ కుందు(209 125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్సర్లు) డబుల్ సెంచరీతో, వేదాంత్ త్రివేది(90) అర్ధ శతకంతో కదంతొక్కగా కొండంత స్కోర్ కొట్టిన యువ భారత్.. ఆ తర్వాత బౌలర్ల విజృంభణతో ప్రత్యర్థిని 93కే ఆలౌట్ చేసింది. పాకిస్థాన్‌పై మూడు వికెట్లతో చెరేగిన దీపేశ్ దేవేంద్రన్ 5 వికెట్లతో మలేషియా నడ్డివిరిచాడు. ఉద్దవ్ మోహన్ రెండు వికెట్లతో రాణించాడు.

## కుర్రాళ్లకు జాక్‌పాట్.. రూ.14.20 కోట్లు పలికిన చిచ్చరపిడుగులు..!




స్పోర్ట్స్ న్యూస్, 16 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): ఐపీఎల్ మినీ వేలంలో కుర్రాళ్లు సైతం భారీ ధర పలుకుతున్నారు. దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తున్న.. వికెట్ల వేటతో రెచ్చిపోతున్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోటీశ్వరులను చేస్తున్నాయి. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా.. ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మ ను సైతం రూ.14.20 కోట్లకు దక్కించుకుంది చెన్నై సూపర్ కింగ్స్.

దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న కుర్రాళలు ఐపీఎల్ వేలంలో కోట్లు పలుకుతున్నారు. విధ్వంసక ఆటగాడైన ప్రశాంత్ వీర్ రూ.30 లక్షలతో వేలంలోకి రాగా.. అతడిని రూ.14.20 కోట్లకు పట్టేసింది చెన్నై సూపర్ కింగ్స్. అలానే వికెట్ కీపర్, బ్యాటర్ అయిన కార్తిక్ శర్మ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పోటీపడిన సీఎస్కే చివరకు రూ.14.20 కోట్లకు దక్కించుకుంది. నిఖార్సైన రవీంద్ర జడేజా స్థానాన్ని వీరిలో భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే ప్రశాంత్, కార్తిక్‌లై చెన్నై ఫ్రాంచైజీ కోట్లు కుమ్మరించింది.

లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటరైన ప్రశాంత్ ఇటీవల యూపీ టీ20లో 155.34 స్ట్రయిక్ రేటుతో 320 పరుగులు సాధించాడు. బంతితోనూ రాణించి 8 వికెట్లు కూల్చాడీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆరు ఇన్నింగ్స్‌ల్లో 112 రన్స్.. బంతితోనూ తిప్పేస్తూ 9 వికెట్లు పడగొట్టాడు. 19 ఏళ్ల కార్తిక్ ఇప్పటివరకూ టీ20ల్లో 12 మ్యాచుల్లో 162.93 స్ట్రయిక్ రేటుతో 334 పరుగులు సాధించాడు.

## ఒకప్పుడు మ్యాచ్ విన్నర్లు.. ఇప్పుడేమో కనీస ధర పలకలే..!



స్పోర్ట్స్ న్యూస్, 16 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): ఐపీఎల్ మినీ వేలంలో యువక్రికెటర్లు కోట్లు కొల్లగొడుతుంటే.. గత సీజన్లలో దంచేసిన ఆటగాళ్లకు మాత్రం చుక్కెదురైంది. కనీస ధరకు కూడా వీళ్లను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఫలితంగా పృథ్వీ షా, విజయ్ శంకర్, రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, రహ్మానుల్లా గుర్బాజ్ వంటి స్టార్లు నిరాశకు లోనయ్యారు. వీరిలో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లకు కూడా వేలంలో బిగ్ షాక్ తగిలింది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై భారీ ఆశలు పెట్టుకున్న క్రికెటర్లకు ఊహించని షాకిచ్చాయి ఫ్రాంచైజీలు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, డెవాన్ కాన్వే, లివింగ్‌స్టోన్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్ద శతకాలతో రెచ్చిపోయిన పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్‌లను సైతం ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ను సైతం వదిలేశారు.

ఇక భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో శివం మావి, మహిపాల్ లొమ్‌రోర్, అన్మోల్‌ప్రీత్ సింగ్.. తదితరులు వేలంలో అమ్ముడుపోలేదు. అలానే విశ్వవేదికపై చెలరేగిన బౌలర్లు అట్కిన్సన్, మ్యాట్ హెన్రీలను ఎవరూ కొనలేదు. ప్రస్తుతానికి అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితా ఇది.

భారత క్రికెటర్లు : విజయ్ శంకర్, రాహుల్ చాహర్, ఆకాశ్ దీప్, పృథ్వీ షా, సిమర్జిత్ సింగ్, రాజ్ లింబానీ, తుషార్ రహేజా, రుచిత్ అహిర్, సన్వీర్ సింగ్, కమలేష్ నగర్‌కొటి, తనుష్ కొతియాన్, మహిపాల్ లోమ్‌రోర్, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్, ఈడెన్ టామ్, ఆర్య దేశాయ్, యశ్ ధుల్, అభినవ్ మనోహర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, అభినవ్ తెజ్రన, అథర్వ తైడే, శివం మావి, కేఎస్ భరత్, దీపక్ హుడా, సర్ఫరాజ్ ఖాన్, కుమార్ కార్తికేయ సింగ్, విఘ్నేష్ పుతూర్, ప్రశాంత్ సోలంకి, కరన్ శర్మ.

ఆస్ట్రేలియా క్రికెటర్లు : ఫ్రేజర్ మెక్‌గుర్క్, స్పెన్సర్ జాన్సన్.

న్యూజిలాండ్ క్రికెటర్లు : రచిన్ రవీంద్ర, మ్యాట్ హెన్రీ, డెవాన్ కాన్వే.

ఇంగ్లండ్ క్రికెటర్లు : జానీ బెయిర్‌స్టో, లియాం లివింగ్‌స్టోన్, జేమీ స్మిత్, గస్ అట్కిన్సన్.

అఫ్గనిస్థాన్ క్రికెటర్లు : ముజీబ్ రెహ్మాన్, ఫజల్‌హక్ ఫారూకీ, రహ్మానుల్లా గుర్బాజ్.

దక్షిణాఫ్రికా క్రికెటర్లు : గెరాల్డ్ కొయెట్జీ, వియాన్ మల్డర్.

## టీమిండియా తుది జట్టు ప్రకటనకు ముహూర్తం ఫిక్స్.. ఎప్పుడంటే?




స్పోర్ట్స్ న్యూస్, 16 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ నుంచి మరో కీలక అప్డేట్ వచ్చింది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టును అతి త్వరలోనే ప్రకటించబోతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. జనవరి మొదటి వారంలో ఈ టోర్నమెంట్ ఆడే భారత జట్టును బీసీసీఐ ప్రకటించబోతున్నట్లు సమాచారం. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టును ప్రకటించబోతున్నారు. అయితే ఈ భారత జట్టు ప్రకటన నేపథ్యంలో గిల్ వైస్ కెప్టెన్ గా కొనసాగుతాడని అంటున్నారు.

అతన్ని తొలగించే ఛాన్స్ లు లేవని సమాచారం. అటు హర్షిత్ రాణా కూడా ఈ జట్టులో ఉండనున్నాడట. అటు సంజు శాంసన్ సెలెక్ట్ అవుతాడు కానీ, తుది జట్టులో ఉండే అవకాశాలు లేవని సమాచారం. దక్షిణాఫ్రికాపైన ఆడుతున్న భారత ప్లేయర్లే , టి20 ప్రపంచ కప్ టోర్నమెంట్ లో ఆడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ మేరకు ఇప్పటికే షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. గ్రూప్ దశలో పాకిస్తాన్ వర్సెస్ భారత జట్ల మధ్య ఫిబ్రవరి 15వ తేదీన మ్యాచ్ కూడా ఉండనుంది.

# సినిమా న్యూస్

# ఇలాంటి వారిని చూస్తుంటే నాకు భయమేస్తుంది
## -రకుల్



స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ పేరు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల ఆమె పేరుతో తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు పెరుగుతుండటంపై రకుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొద్ది రోజుల క్రితం ఆమె వాట్సాప్ నెంబర్ ఇదేనంటూ కొందరు కేటుగాళ్లు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో రకుల్ షాక్‌కు గురైంది. వెంటనే ఆ వార్తల్లో నిజం లేదని ఆమె స్పష్టత ఇచ్చినా.. ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగడం ఆందోళన కలిగిస్తోందని చెప్పింది. తాజాగా, ఓ వ్యక్తి రకుల్ శరీర మార్పులకు కారణం ప్లాస్టిక్ సర్జరీ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం మరో వివాదానికి దారితీసింది.

ఆమె సన్నబడటానికి సర్జరీ చేయించుకుందని చెబుతూ.. ఓ డాక్టర్ వీడియోను షేర్ చేసి ప్రచారం చేశాడు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అవడంతో నెటిజన్ల మధ్య చర్చ మొదలైంది. అయితే ఇందులో ఎలాంటి నిజం లేదని రకుల్ ఖండించింది. ఈ విషయంపై స్పందించిన రకుల్ ప్రీత్‌సింగ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన ఆవేదనను వ్యక్తం చేసింది. "వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు ప్రజలను తప్పుడు సమాచారంతో తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వారిని చూస్తుంటే నిజంగానే నాకు భయంగా ఉంది. నేను ఆయుర్వేదం లాంటి పురాతన పద్ధతులను కూడా నమ్ముతాను.

అదే సమయంలో ఆధునిక వైద్య శాస్త్రానికీ గౌరవం ఇస్తాను. ఎవరైనా సర్జరీ చేయించుకుంటే అది వారి వ్యక్తిగత విషయం.. దానిపై నేను ఎవరినీ తప్పుపట్టను. కానీ నా గురించి అబద్ధాలు ప్రచారం చేయడం మాత్రం అసహ్యంగా ఉంది. కష్టపడి వ్యాయామం చేసినా బరువు తగ్గొచ్చనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడండి. గాయ్స్.. ఇలాంటి వారితో చాలా జాగ్రత్తగా ఉండండి" అంటూ అభిమానులకు హెచ్చరిక చేసింది. తనపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి వీడియోను కూడా ఆమె పోస్ట్‌కు జత చేయడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది.

# 'ఓజి' డైరెక్టర్‌కు పవన్ కళ్యాణ్ సర్‌ప్రైజ్ గిఫ్ట్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబోలో వచ్చిన లేటెస్ట్ మూవీ 'ఓజీ'. ప్రియాంక మోహనన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు తమన్ సంగీతం అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ అభిమానుల ఆకలి తీర్చింది. ప్రేక్షకులు పవర్ స్టార్‌ని ఎలా చూడాలని అనుకున్నారో.. 'ఓజీ' అలా కనిపించి బాక్సాఫీసు షేక్ చేశాడు పవన్. ఈ సినిమా మంచి టాక్ సంపాదించుకోవడం పాటు.. కాసుల వర్షం కురిపించింది. ఇదిలా ఉంటే.. తాజాగా, పవన్ కళ్యాణ్ 'ఓజీ' సక్సెస్



అయినందుకు గానూ సుజిత్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చాడు. ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారును పవన్ స్వయంగా సుజిత్‌కు అందించడం విశేషం. దీంతో ఆనందంతో ఉబ్బితబ్బిబైన దర్శకుడు ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టాడు. "అత్యుత్తమ బహుమతి ఇదే. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. హృదయం కృతజ్ఞతతో నిండినది. నా ప్రియమైన "ఓజి" కళ్యాణ్ గారు నుండి వచ్చిన ప్రేమ, ప్రోత్సాహమే నాకు అన్నీ. చిన్ననాటి అభిమానిగా ఉండటం నుండి ఈ ప్రత్యేక క్షణం వరకు. ఎప్పటికీ పవర్ స్టార్‌కు రుణపడి ఉంటాను" అని రాసుకొచ్చాడు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశాడు. ఇక ఇందులో స్వయంగా పవన్ కళ్యాణ్ కారు డోర్ తీసి సుజిత్‌ని కూర్చోబెట్టారు. అలాగే మరో పిక్ డైరెక్టర్ కారుతో కూర్చోగా.. పవన్ నిల్చోని దర్శకుడితో మాట్లాడుతూ కనిపించారు. ప్రస్తుతం సుజిత్ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అది చూసిన పవన్ అభిమానులు స్టార్‌డమ్‌కు మించిన మనసు పవన్‌ది.. నిజమైన స్టార్ ఇలా ఉండాలంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# వేణు స్వామి అలాంటి వాడని అనుకోలేదు..
## -విష్ణు ప్రియ!

విష్ణు ప్రియ యాంకర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా సుడిగాలి సుధీర్‌తో కలిసి చేసి 'పోవే పోరా' గేమ్ షో పాపులారిటీని తెచ్చిపెట్టింది. యాంకర్‌గానూ కాకుండా.. నటిగా పలు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ నటించి మెప్పించింది. ఇక రియాలిటీ షో బిగ్‌బాస్ లోనూ పాల్గొని మంచి ఫేమ్ సంపాదించుకుంది. తాజాగా, ఓ షోలో పాల్గొన్న విష్ణు ప్రియ తన జీవితంలో జరిగిన పలు సంఘటనలు పంచుకుంది. తన మార్ఫింగ్ వీడియోల వల్ల చాలా అవమానాలు ఎదుర్కొన్నట్లు తెలుపుతూ ఎమోషనల్ అయింది. ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్య కూడా చేసుకోవాలనుకున్నట్లు తెలిపింది. అంతేకాకుండా కష్టసమయంలో.. వేణు స్వామి తనను ఆదుకున్నారని చెప్తూ ప్రశంసలు కురిపించింది.



గత కొద్ది రోజులుగా ఆయనపై విమర్శలు వస్తున్నా.. తనకు చేసిన సాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పింది. తన తల్లి చనిపోయే సమయంలో.. హాస్పిటల్ బిల్లులు లక్షల్లో కట్టాల్సి ఉండగా.. అప్పుడు ఎవరికి ఫోన్ చేయాలో తెలియని పరిస్థితుల్లో వేణు స్వామిని చేశానని. వెంటనే ఆయన తనకు సాయం అందించారని తెలిపింది. ఆయన వల్లే డాక్టర్లు మూడు రోజులే బతుకుతుందని చెప్పిన తన తల్లి మరో ఏడాది పాటు బతికిందని చెప్పి ఎమోషనల్ అయింది. నిజంగా ఆయన అంత సాయం చేస్తారని అనుకోలేదు. ఎవరికైనా అవసరం వస్తే ముందుగా వచ్చి సహాయం చేసే మంచి మనిషి వేణు స్వామి అని పొగిడేసింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండగా.. అది గమనించిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. మరికొందరు షాక్ అవుతున్నారు. పూజలే చేయడమే కాదు.. సాయం కూడా చేస్తారా? అని అంటున్నారు.

# శివన్న -ఉపేంద్రల మెగా మల్టీస్టారర్.. '45' ట్రైలర్ విడుదల




కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్ , ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45' . ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొందినట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.